# ప్రతిపక్షాల మాటల గారడీలో పడొద్దు

## జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్

భీమదేవరపల్లి, నవంబర్ 1: ఎన్నికల వేళ ప్రతిపక్షాల మాటల గారడీలో ఎవరూ పడొద్దని జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూరులో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలంగాణ మాదిరిగా 24గంటలు విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందని తెలిపారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమని అన్నారు. సీఎంగా కేసీఆర్ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్ కుమార్ భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కోరారు. ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, నాయకులు నవాబ్‌పాషా, మాక లాజరస్, ఏనుగు సత్యవతి, అప్పని భిక్షపతి, గిరుమల్ల తిరుపతి, గడ్డం వెంకన్న, గుడికందుల రాజు, జక్కుల రాజు పాల్గొన్నారు.


భీమదేవరపల్లి: మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్

## కాంగ్రెస్ మోసపు హామీలను నమ్మొద్దు

ఎల్కతుర్తి: కాంగ్రెస్ పార్టీ మోసపు హామీలను ప్రజలు నమ్మొద్దని జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ కోరారు. ఎన్నికల ప్రచారంలో మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాల్లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడు వొడితెల ఇంద్రనీల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే పార్టీ అని, అందుకే పలు రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అమలుకు సాధ్యం కాని వాగ్దానాలతో పలు పార్టీలు ప్రజల వద్దకు వస్తాయని, ఆ మాటలు నమ్మితే అభివృద్ధిలో వెనుకబడిపోతామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అమలుకు సాధ్యం కాని విపక్షాల వాగ్దానాలను ప్రజలకు వివరించి పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, కడారి రాజు, నాయకులు గొల్లె మహేందర్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ ఛలో కార్యక్రమానికి టీఎన్జీవోస్

హనుమకొండ, నవంబర్ 1: ఈ నెల 3వ తేదీన ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి టీఎన్జీవో పక్షాన హాజరవుతున్నట్లు టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం హనుమకొండ కలెక్టరేట్‌లో ఆవరణలోని టీఎన్జీవోస్ భవన్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఛలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కోసం టీఎన్జీవోస్ యూనియన్ ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌తో కలిసి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇన్ కమ్ టాక్స్ సీలింగ్ పరిధిని పెంచవలసిందిగా ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నామని తెలిపారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి చేరేలా సభను నిర్వహించబోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం పోరాడుతామని పేర్కొన్నారు. సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేశ్, రామునాయక్, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సలీం, శ్రీనివాస్, రాజమౌళి, బింగి సురేష్, శ్రీనివాస్, రాజేష్‌ఖన్నా, రాంప్రసాద్, గౌతమ్, పైడి రాజు, రామాంజనేయులు, అనుప్, రాజీవ్, మిస్బా, ప్రణయ్, పృథ్వీ, శ్యామ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్

## కడియంకు నిర్మాణ కార్మికుల మద్దతు

ధర్మసాగర్, నవంబర్ 1: స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి బీఎన్ఆర్‌కేఎస్ సభ్యులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మండలంలోని నారాయణగిరిలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు వల్లపురెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి తమ మద్దతును ప్రకటించారు. బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఓటు వేసి గెలిపించుకుంటామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులం అందరం ఒక తాటిపై నిలిచి భారీ మెజారిటీతో కడియం శ్రీహరిని గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొలను మధుకర్, మాజీ సర్పంచ్ బుద్దె రమేష్, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, కడియం సోషల్ మీడియా అధ్యక్షుడు గంటే కృష్ణ పాల్గొన్నారు.


కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్న నిర్మాణ కార్మికులు

## ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

వేలేరు, నవంబర్ 1: మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వేలేరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింహ రావు అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధిలో దూసుకపోతున్నదని, దీనికి కేంద్ర ప్రభుత్వమే పలు అవార్డులను తెలంగాణకు ప్రకటించిందని, దుబ్బాకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడటం ఖండించదగ్గ విషయమన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యాయత్నానికి పాల్పడిన వారు ఎంతటి వారైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి నీచ రాజకీయాలకు తెలంగాణలో తావు లేదని, ఇప్పటికైనా విద్వేష ప్రచారాలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేలేరు మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాంగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, యూత్ అధ్యక్షుడు సురేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహరావు


ధర్మసాగర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో రాజిరెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్/వేలేరు, నవంబర్ 1: మండల కేంద్రంలో మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో రాజిరెడ్డి, వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, సోడాషపల్లి, గుండ్లసాగర్, మద్దెలగూడేం, పీచర, తదితర గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి రూ.2,203, బీ గ్రేడ్‌కు రూ.2,183 ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఏఈవో రజిని, ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి, ప్రభుదేవ్, వంశీ, రైతులు, హమాలీలు పాల్గొన్నారు. వేలేరు మండలంలో అడిషనల్ పీడీ శ్రీనివాస్, ఏపీఎం జయసుధ పాల్గొన్నారు.

## నేడు భీమదేవరపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

భీమదేవరపల్లి, నవంబర్ 1: మండలంలోని కొప్పూరు, మాణిక్యాపూర్, గాంధీనగర్, రత్నగిరి, వంగర గ్రామాల్లో గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ హుస్నాబాద్, హుజూరాబాద్ నియోకవర్గాల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ముదిరాజ్

## దుబ్బాక అభ్యర్థిపై హత్యా యత్నం హేయం

ధర్మసాగర్, నవంబర్ 1: ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి హత్యాయత్నం హేయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మల్లకపల్లె సర్పంచ్ మునిగెల రాజు ముదిరాజ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రోద్బలంతోనే ఆయనపై దాడి చేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ రాజకీయాలు, హత్యారాజకీయాలు చూశామని గుర్తుచేశారు. ఆ పార్టీ వారు అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతోందని అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. జడ్పీటీసీ పిట్టల శ్రీలత, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేద, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్, రవీందర్ యాదవ్, ఎంపీటీసీలు రాజయ్య యాదవ్, నాగయ్య, శోభ, వనమాల, మండల మహిళా అధ్యక్షురాలు రాజమణి, మాజీ సర్పంచ్ రజిత, నాయకులు లాల్, సోమయ్య, ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ రఘు, మధుకర్, రవీందర్, వెంకట్రాజం పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో కేంద్ర బలగాల కవాతు

ధర్మసాగర్, నవంబర్ 1: ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో సీఐ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలతో బుధవార రాత్రి కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధర్మసాగర్ ఎస్సైలు రాజు, పిలిప్ రాజ్, పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## నాయిూబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 1: హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎలకంటి రాములు ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణ నాయిూబ్రాహ్మణ సేవాసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎలకంటి రాములు, తూముల సదానందం, టౌన్ అధ్యక్షుడిగా జంపాల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగారపు శ్యామ్, ఉపాధ్యక్షులుగా గజవెల్లి తిరుపతి, మడిపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల సుదర్శన్, కోశాధికారిగా మేడిపల్లి రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్, సహాయ కార్యదర్శిగా సూరయ్య ఎన్నుకున్నట్లు తెలిపారు.

